క్లుప్తంగా

మంత్రి, ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



బండి సంజయ్‌తో గన్నేరువరం మండల వాసులు

గన్నేరువరం: బ్రిడ్జి నిర్మాణం కోసం బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని నాయకులు, ప్రజలు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కరీంనగర్‌లోని శ్రీమహాశక్తి ఆలయంలో, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను తిమ్మాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో కలిశారు. గన్నేరువరం మండలం నుంచి కరీంనగర్ వెళ్లేందుకు మానేరు వాగుపై నిర్మించే బ్రిడ్జి నిర్మాణాన్ని యాస్వాడ నుంచి చేపట్టాలని గన్నేరువరం, మైలారం, ఖాసీంపేట, మాదాపూర్, హన్మజిపల్లె, చాకలివానిపల్లె, గునుకులకొండాపూర్‌కు చెందిన నాయకులు, ప్రజలు కోరారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే

మానకొండూర్: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 71 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో చెక్కులు అందజేశారు. తహసీల్దార్ మర్రి ఓదెలు, రామిడి తిరుమల్‌రెడ్డి, అశోక్, కనుకం కుమార్, మందల బక్కారెడ్డి, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సకాలంలో అప్పులు చెల్లించకుంటే జప్తు



మాట్లాడుతున్న సీఈవో కుమారస్వామి

చొప్పదండి: ఆర్నకొండ పీఏసీఎస్ పరిధిలోని అప్పులు చెల్లించడంలో వాయిదాలు మీరిన రైతులు వెంటనే అప్పులు చెల్లించాలని, అప్పులు కట్టని వారికి నోటీసులిచ్చి వ్యవసాయ బావులను జప్తు చేస్తామని శనివారం జరిగిన అర్ధ వార్షిక సమావేశంలో తీర్మానం చేశారు. సంఘం తరఫున పెట్రోల్ బంకు, గ్యాస్ ఏజెన్సీలను ఏర్పాటు చేయాలని తీర్మానం చేసినట్లు పీఏసీఎస్ సీఈవో చీకటి కుమారస్వామి తెలిపారు. సంఘం పర్సన్ ఇన్‌చార్జి జమునారాణి, రైతులు గంగాధర్, రవి, అశోక్, రాజ్‌కుమార్, రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

చెస్ పోటీలు



తలపడుతున్న బాలికలు, యువతులు

హుజూరాబాద్: పట్టణంలోని క్లబ్‌లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా బాలికలు, మహిళలకు చెస్ పోటీలను నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ.. హుజూరాబాద్‌ను పరిశుభ్రంగా ఉంచడానికి అందరూ భాగస్వాములు కావాలన్నారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



ఏర్పాట్లు పరిశీలిస్తున్న కమిషనర్, నాయకులు

జమ్మికుంట: బతుకమ్మ ఘాట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం, నాయిని చెరువుతోపాటు పలు వార్డుల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. పీఏసీఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్, మాజీ కౌన్సిలర్ పొన్నగంటి రాము, మేనేజర్ రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేశ్, సదానందం, ఈఈ శ్రీకాంత్, జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సహకార సంఘం వార్షిక సమావేశం

శంకరపట్నం: తాడికల్, గద్దపాక సహకార సంఘం వార్షిక సమావేశాలు నిర్వహించారు. సంఘాల నివేదికను సీఈవోలు శ్రీనివాస్, వీరస్వామి చదివి వినిపించారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోళ్లు, విత్తనాలు, యూరియా సరఫరా చేశామని విండో చైర్మన్లు మధుకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.



గొప్ప అనుభూతి

రామడుగు: బతుకమ్మ వచ్చిందంటే మహిళలకు పెద్ద పండుగే. బతుకమ్మను పూలతో పేర్చి మహిళలందరం కలిసి ఆటపాటలతో జరుపుకోవడం మరిచిపోలేని తీపి గుర్తుగా ఉంటుంది. ప్రధానంగా బతుకమ్మను గౌరమ్మగా ప్రత్యేకంగా పూజలు చేసి తొమ్మిదో రోజు పెద్ద బతుకమ్మ పండుగ జరుపుకోవడం ఎంతో గొప్ప అనుభూతిగా ఉంటుంది.



– వీర్ల కవిత–వెంకటేశ్వర్‌రావు

పుణె నుంచి వచ్చా

చిన్ననాటి నుంచి బతుకమ్మ పండుగంటే చాలా ఇష్టం. పూల పండుగ రోజు తంగేడు, గునుగు, బంతి, పట్టుకుచ్చు పూలను తీసుకొచ్చి అమ్మతో కలిసి బతుకమ్మను పేర్చి ఆడుకోవడమంటే ఇష్టం. అందుకే పుణె నుంచి స్వగ్రామానికి వచ్చిన. స్నేహితులతో కలిసి మా గ్రామ దేవాలయం వద్ద బతుకమ్మను ఉంచి ఆడడం గొప్ప అనుభూతినిస్తుంది.



– వంచ వైశాలినీరెడ్డి, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

బతుకమ్మ పండుగంటే చాలా ఇష్టం

చిన్ననాటి నుంచి బతుకమ్మ పండుగంటే చాలా ఇష్టం. మా ఊర్లో అందరం కలిసి చావడి వద్ద బతుకమ్మ వేడుకలను జరుపుకుంటాం. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ఈ పూలను పూజించే బతుకమ్మ పండుగ జరుపుకోవడం గొప్ప సంప్రదాయం. ఇప్పుడు డీజేలతో ఇబ్బందికరంగా మారుతోంది. చిన్నప్పుడు బతుకమ్మ పాటలు పెద్దవారు పాడుతుంటే మేము వాళ్లతో కలిసి సంతోషంగా ఆడుకునేవాళ్లం.



– కాసార్ల సుధారెడ్డి, వెదిర

‘స్థానిక’ రిజర్వేషన్లు ఇలా..

- గ్రామాల్లో రాజకీయ కోలాహలం

హుజూరాబాద్: మండలానికే బాస్‌గా పిలుచుకునే మండల ప్రజాపరిషత్ స్థానాలకు శనివారం రిజర్వేషన్లు ఖరారు కావడంతో గ్రామాల్లో రాజకీయ కోలాహలం మొదలైంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నగారా మొదటి దశలో ఎంపీపీ స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆయా మండలాలవారీగా ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకునేందుకు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు వ్యూహాలు సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.



హుజూరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో నాయకుల సమక్షంలో రిజర్వేషన్లు ప్రకటిస్తున్న ఆర్డీవో రమేశ్‌బాబు

హుజూరాబాద్, వీణవంక మండలాల్లో గత ఎన్నికల్లో ప్రస్తుత ఎన్నికల్లో రిజర్వేషన్ స్థానాలు మారలేదు. జమ్మికుంట, ఇల్లందకుంట, శంకరపట్నం మండలాలకు సంబంధించిన ఎంపీపీ స్థానాలకు బీసీలకు రిజర్వేషన్లు కేటాయించబడ్డాయి.

ఎంపీపీ స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్లు ప్రకటించడంతో గ్రామాల్లో రాజకీయ కోలాహలం మొదలైంది. ఎంపీపీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రధాన పార్టీలు కన్నేశాయి. ఎంపీపీ స్థానాలకు తగిన అభ్యర్థిని ఎంపిక చేసేందుకు ఇప్పటికే క్షేత్రస్థాయిలో సర్వేలు సైతం జరిగినట్లు తెలుస్తోంది. ఎంపీపీ ఎన్నికలను అధికార పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకోగా.. క్షేత్రస్థాయి నుంచి పార్టీని గెలిపిద్దామన్న వ్యూహంలో బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు పావులు కదుపుతున్నారు.

చొప్పదండి మండలంలో..

చొప్పదండి: మండలంలోని సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు సభ్యుల రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు. మండల పరిషత్‌లో జరిగిన సమావేశంలో ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, ఎంపీవో రాజగోపాల్‌రెడ్డి రాజకీయ పార్టీ సభ్యుల సమక్షంలో వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఫైనల్ చేశారు. ఆర్డీవో కార్యాలయంలో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

సర్పంచ్ స్థానాలు

అన్ రిజర్వుడు: కాట్నపల్లి, కొలిమికుంట, రెవెల్లి
అన్ రిజర్వుడు మహిళ: కోనేరుపల్లి, పెద్దకుర్మపల్లి
బీసీ జనరల్: చిట్యాలపల్లి, రాగంపేట, సాంబయ్యపల్లి, వెదురుగట్ట
బీసీ మహిళ: దేశాయిపేట, రుక్మాపూర్, చాకుంట
ఎస్సీ జనరల్: భూపాలపట్నం, గుమ్లాపూర్
ఎస్సీ మహిళ: ఆర్నకొండ, మంగళపల్లి

ఎంపీటీసీ స్థానాలు

అన్ రిజర్వుడు: వెదురుగట్ట, కాట్నపల్లి
అన్ రిజర్వుడు మహిళ: కొలిమికుంట
బీసీ జనరల్: రాగంపేట, చాకుంట, ఆర్నకొండ
బీసీ మహిళ: రుక్మాపూర్, దేశాయిపేట
ఎస్సీ జనరల్: భూపాలపట్నం, చిట్యాలపల్లి
ఎస్సీ మహిళ: గుమ్లాపూర్

మానకొండూర్ మండలంలో..

మానకొండూర్: మండల సర్పంచ్ స్థానాల్లో జనరల్ మహిళ అన్నారం, మానకొండూర్, నిజాయితీగూడెం, శంశాబాద్, ఊటూరు, బీసీ మహిళ బంజరుపల్లి, చెంజర్ల, కెల్లెడ, ఖాదర్‌గూడెం, కొండపల్కల, ముంజంపల్లి, బీసీ జనరల్ దేవంపల్లి, ఈదులగట్టెపల్లి, గంగిపల్లి లక్ష్మీపూర్, మద్దికుంట, పోచంపల్లి, ఎస్సీ మహిళ గట్టుదుద్దెనపల్లి, లింగాపూర్, రాఘవపూర్, జనరల్ జగ్గయ్యపల్లి, పెద్దూర్‌పల్లి, రంగపేట, శ్రీనివాస్‌నగర్, వేగురుపల్లి, వెల్ది, ఎస్సీ జనరల్ లలితాపూర్, పచ్చునూర్, వన్నారం.

ఎంపీటీసీ..

బీసీ మహిళ అన్నారం, గట్టుదుద్దెనపల్లి, కెల్లెడ, కొండపల్కల–1, జనరల్ చెంజర్ల, కొండపల్కల–2, ముంజంపల్లి, వెల్ది, బీసీ జనరల్ దేవంపల్లి, జగ్గయ్యపల్లి, లింగాపూర్, వేగురుపల్లి, జనరల్ మహిళ ఈదులగట్టెపల్లి, గంగిపల్లి–2, మానకొండూర్–1, ఎస్సీ మహిళ గంగిపల్లి–1, పచ్చునూర్, ఎస్సీ జనరల్ మానకొండూర్–2, ఊటూరు.

సైదాపూర్ మండలంలో..

సైదాపూర్: ఎంపీటీసీ స్థానాల్లో ఆకునూర్ ఎస్సీ జనరల్, అమ్మనగుర్తి జనరల్, బొమ్మకల్ బీసీ జనరల్, దుద్దెనపల్లి బీసీ జనరల్, ఎగ్లాస్‌పూర్ బీసీ జనరల్, ఎలబోతారం బీసీ మహిళ, గొడిశాల ఎస్సీ జనరల్, పెరుకపల్లి బీసీ మహిళ, రాయికల్ జనరల్, సైదాపూర్ జనరల్ మహిళ, వెన్కెపల్లి జనరల్ మహిళ, వెన్నంపల్లి ఎస్సీ మహిళకు కేటాయించారు.

సర్పంచ్ రిజర్వేషన్లు

ఆకునూర్ బీసీ మహిళ, అమ్మనగుర్తి ఎస్సీ మహిళ, ఆరెపల్లి జనరల్ మహిళ, బొమ్మకల్ బీసీ జనరల్, దుద్దెనపల్లి బీసీ మహిళ, ఎగ్లాస్‌పూర్ ఎస్సీ మహిళ, ఎలబోతారం ఎస్సీ జనరల్, ఎల్లంపల్లి జనరల్, గర్రెపల్లి ఎస్సీ జనరల్, ఘనపూర్ బీసీ మహిళ, గొడిశాల బీసీ జనరల్, గొల్లగూడెం ఎస్సీ మహిళ, గుజ్జులపల్లి ఓసీ మహిళ, గుండ్లపల్లి బీసీ జనరల్, జాగీర్‌పల్లి జనరల్, కురుమపల్లి బీసీ మహిళ, లస్మన్నపల్లి జనరల్ మహిళ, నల్లరామయ్యపల్లి జనరల్, పెరుకపల్లి బీసీ మహిళ, రాయికల్ బీసీ జనరల్, రాయికల్‌తండా ఎస్టీ, రాంచంద్రాపూర్ జనరల్, రాములపల్లి బీసీ జనరల్, సైదాపూర్ బీసీ మహిళ, సర్వాయిపేట జనరల్ మహిళ, సోమారం ఎస్సీ జనరల్, వెంకటేశ్వర్లపల్లి బీసీ జనరల్, వెన్కెపల్లి జనరల్, వెన్నంపల్లి ఎస్సీ జనరల్‌కు కేటాయించారు.

రామడుగు మండలంలో..

రామడుగు: సర్పంచ్ స్థానాల్లో రామడుగు జనరల్, వెదిర ఎస్సీ మహిళ, దేశరాజ్‌పల్లి బీసీ మహిళ, వెలిచాల జనరల్, కిష్టాపూర్ ఎస్సీ జనరల్, గోలిరామయ్యపల్లి జనరల్, కోరటపల్లి బీసీ జనరల్, షానగర్ ఎస్సీ జనరల్, పందికుంటపల్లి జనరల్ మహిళ, తిర్మలాపూర్ జనరల్ మహిళ, గోపాల్‌రావుపేట బీసీ మహిళ, గుండి ఎస్సీ జనరల్, వెంకట్రావుపల్లి బీసీ మహిళ, లక్ష్మీపూర్ జనరల్, రుద్రారం ఎస్సీ మహిళ, రంగసాయిపల్లి బీసీ జనరల్, మోతె బీసీ మహిళ, వన్నారం బీసీ జనరల్, కొక్కెరకుంట ఎస్సీ మహిళ, చిప్పకుర్తి బీసీ జనరల్, రాంచంద్రాపూర్ బీసీ, శ్రీరాములపల్లి జనరల్ మహిళ, దత్తోజీపేట బీసీ మహిళకు కేటాయించారు.

ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లు

గుండి, వెదిర ఎస్సీ జనరల్, తిర్మలాపూర్ ఎస్సీ మహిళ, రామడుగు–2, దేశరాజ్‌పల్లి, వన్నారం బీసీ మహిళ, రుద్రారం, మోతె గోపాల్‌రావుపేట–2 బీసీ జనరల్, రామడుగు–1, గోపాల్‌రావుపేట–1 జనరల్ మహిళ, షానగర్, వెలిచాల, లక్ష్మీపూర్ జనరల్ స్థానాలకు కేటాయించారు. ఎంపీపీ బీసీ మహిళ, జెడ్పీటీసీ ఎస్సీ జనరల్‌కు కేటాయించినట్లు సమాచారం.

జెడ్పీటీసీకి అనుకూలించని రిజర్వేషన్

వీణవంక: జెడ్పీటీసీ స్థానం జనరల్‌కు అనుకూలిస్తుందని ఆశావహులు ఎదురుచూశారు. కానీ అందరి ఆశలను ఆవిరి చేస్తూ బీసీ జనరల్ రావడంతో ఆశావహులు నిరాశ చెందారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ నుంచి జనరల్ స్థానం వస్తే పోటీ చేసేందుకు గ్రామాల్లో తమదైన శైలిలో ప్రచారం చేశారు. ఒక్కో పార్టీ నుంచి ఐదు నుంచి ఆరుగురు పోటీ పడ్డారు. కానీ బీసీ జనరల్ రావడంతో వారు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. వీణవంక గ్రామంలో ఎంపీటీసీ, సర్పంచ్ ఎస్సీ మహిళకు రిజర్వేషన్లు అనుకూలించడంతో.. మిగతా కులాల వారు భంగపడ్డారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి స్వగ్రామం వీణవంక కావడంతో అందరి చూపు వీణవంకపైనే ఉంది.

సర్పంచ్ రిజర్వేషన్లను అధికారులు ప్రకటించారు. వల్భాపూర్ ఎస్సీ మహిళ, నర్సింగాపూర్ జనరల్, కనపర్తి జనరల్ మహిళ, బేతిగల్ బీసీ మహిళ, వీణవంక ఎస్సీ మహిళ, రామకృష్ణాపూర్ ఎస్సీ మహిళ, లస్మక్కపల్లి జనరల్, రెడ్డిపల్లి బీసీ మహిళ, బ్రహ్మణపల్లి బీసీ జనరల్, మల్లన్నపల్లి బీసీ మహిళ, ఘన్ముక్కుల ఎస్సీ జనరల్, బొంతుపల్లి బీసీ జనరల్, గంగారం జనరల్ మహిళ, ఎల్బాక బీసీ మహిళ, చల్లూరు జనరల్, మామిడాలపల్లి బీసీ మహిళ, ఇప్పలపల్లి జనరల్, మల్లారెడ్డిపల్లి బీసీ మహిళ, దేశాయిపల్లి ఎస్సీ జనరల్, నరసింహులపల్లి బీసీ జనరల్, హిమ్మత్‌నగర్ బీసీ జనరల్, కొండపాక బీసీ మహిళ, పోతిరెడ్డిపల్లి ఎస్సీ జనరల్, కోర్కల్ జనరల్ మహిళ, కిష్టంపేట జనరల్ మహిళ, శ్రీరాములపేట జనరల్.

గన్నేరువరం మండలంలో..

గన్నేరువరం: సర్పంచ్ స్థానాల్లో చాలివానిపల్లె ఎస్సీ మహిళ, మైలారం ఎస్సీ మహిళ, ఖాసీంపేట ఎస్సీ జనరల్, గునుకులకొండాపూర్ ఎస్సీ జనరల్, సాంబయ్యపల్లె బీసీ మహిళ, గుండ్లపల్లి ఎక్స్‌రోడ్డు బీసీ మహిళ, యాస్వాడ బీసీ మహిళ, చీమలకుంటపల్లె బీసీ జనరల్, గన్నేరువరం బీసీ జనరల్, పారువెల్ల బీసీ జనరల్, గుండ్లపల్లి బీసీ జనరల్, చొక్కారావుపల్లె జనరల్, హన్మజిపల్లె జనరల్, జంగపల్లి జనరల్, గోపాల్‌పూర్ జనరల్ మహిళ, మాదాపూర్ జనరల్ మహిళ, పీచుపల్లి జనరల్ మహిళ.

ఎంపీటీసీ..

గునుకులకొండాపూర్ బీసీ జనరల్, గన్నేరువరం–2 బీసీ జనరల్, హన్మజిపల్లె బీసీ మహిళ, జంగపల్లి జనరల్ మహిళ, గన్నేరువరం–1 జనరల్, ఖాసీంపేట ఎస్సీ జనరల్.

శంకరపట్నం: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వార్డు సభ్యుల మహిళా రిజర్వేషన్లు ఎంపీడీవో కృష్ణప్రసాద్ డ్రా తీసి ఎంపిక చేశారు. మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి, మత్స్యగిరీంద్రస్వామి ఆలయ చైర్మన్ రాజిరెడ్డి, రాజకీయ పార్టీల మండల అధ్యక్షుల సమక్షంలో 27 గ్రామాలకు సంబంధించి వార్డు స్థానాల రిజర్వేషన్లు ఖరారు చేశారు.

హుజూరాబాద్ మండలంలో..

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని 20 పంచాయతీ, 11 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్లు శనివారం ఎంపీడీవో తూర్పాటి సునీత వెల్లడించారు. జెడ్పీటీసీ స్థానం జనరల్ మహిళ కాగా.. ఎంపీపీ స్థానం జనరల్‌కు కేటాయించారు. ఎంపీటీసీ స్థానాలను పరిశీలిస్తే.. చెల్పూర్–1(ఎస్సీ మహిళ), చెల్పూర్–2(బీసీ మహిళ), జూపాకఎస్సీ(జనరల్), కాట్రపల్లి–జనరల్, పోతిరెడ్డిపేట బీసీ(మహిళ),రాంపూర్ జనరల్(మహిళ), శాలపల్లిఇందిరానగర్ బీసీ(జనరల్), సింగాపూర్ బీసీ(జనరల్), సిర్సపల్లి జనరల్, తుమ్మనపల్లి ఎస్సీ(జనరల్) ఖరారయ్యాయి. సర్పంచ్ స్థానాలను పరిశీలిస్తే.. అంబేద్కర్‌నగర్ ఎస్సీ(మహిళ), బొత్తలపల్లి బీసీ(జనరల్), చెల్పూర్ ఎస్సీ(మహిళ), చిన్నపాపయ్యపల్లి బీసీ(మహిళ), ధర్మరాజుపల్లి బీసీ(మహిళ), జూపాక బీసీ(మహిళ), కందుగుల బీసీ(మహిళ), కనుకులగిద్దె ఎస్సీ(జనరల్), కాట్రపల్లి జనరల్, మందాడిపల్లి జనరల్(మహిళ), పెద్దపాపయ్యపల్లి బీసీ(జనరల్), పోతిరెడ్డిపేట బీసీ(మహిళ), రాజాపల్లి జనరల్, రాంపూర్ జనరల్(మహిళ), రంగాపూర్ జనరల్ మహిళ, శాలపల్లిఇందిరానగర్ బీసీ(జనరల్), సింగాపూర్ ఎస్సీ(జనరల్), సిర్సపల్లి జనరల్, తుమ్మనపల్లి జనరల్(మహిళ), వెంకట్రామ్‌పల్లె జనరల్‌కు కేటాయించారు.

తిమ్మాపూర్ మండలంలో..

తిమ్మాపూర్: మండల సర్పంచ్ రిజర్వేషన్లను అధికారులు ప్రకటించారు. ఎస్సీ మహిళ రేణికుంట, జూగుండ్ల, ఎస్సీ జనరల్ పోరండ్ల, నల్లగొండ, కొత్తపల్లి, బీసీ మహిళ మన్నెంపల్లి, గొల్లపల్లి, రామకృష్ణకాలనీ, రామహనుమాన్‌నగర్, నేదునూరు, బీసీ జనరల్ వచ్చునూర్, మహాత్మానగర్, మొగిలిపాలెం, ఇందిరానగర్, పర్లపల్లి, జనరల్ మహిళ మల్లాపూర్, నుస్తులాపూర్, పోలంపల్లి, లక్ష్మీదేవిపల్లి, జనరల్ తిమ్మాపూర్, నర్సింగాపూర్, బాలయ్యపల్లె, మక్తపల్లె.

ఎంపీటీసీ..

ఎస్సీ మహిళ నుస్తులాపూర్, ఎస్సీ జనరల్ మల్లాపూర్, పోరండ్ల, బీసీ మహిళ రేణికుంట, వచ్చునూర్, బీసీ జనరల్ పర్లపెల్లి, మహాత్మానగర్, మొగిలిపాలెం, జనరల్ మహిళ పోలంపల్లి, రామకృష్ణకాలనీ, జనరల్ తిమ్మాపూర్, కొత్తపల్లి.

వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేందర్ ప్రకటించారు. మహిళలకు రిజర్వేషన్లను లాటరీ తీసి ప్రకటించారు.

జమ్మికుంట: మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు ఎంపీడీవో లక్ష్మినారాయణ శనివారం రాత్రి ప్రకటించారు. జమ్మికుంట జెడ్పీటీసీ బీసీ మహిళ, ఎంపీపీ బీసీ జనరల్‌కు కేటాయించారు.

ఎంపీటీసీ రిజర్వేషన్లు

సైదాబాద్ ఎస్సీ జనరల్, నగురం ఎస్సీ జనరల్, కోరపల్లి ఎస్సీ మహిళ, మడిపల్లి బీసీ జనరల్, మాచనపల్లి బీసీ జనరల్, తనుగుల బీసీ జనరల్, బిజిగిరిషరీఫ్ బీసీ మహిళ, వావిలాల జనరల్ మహిళ, గండ్రపల్లి జనరల్‌కు కేటాయించారు.

సర్పంచ్..

నగురం ఎస్సీ జనరల్, నాగంపేట ఎస్సీ జనరల్, శంభునపల్లి ఎస్సీ మహిళ, మాచనపల్లి ఎస్సీ జనరల్, మడిపల్లి ఎస్సీ మహిళ, పాపయ్యపల్లి బీసీ మహిళ, కోరపల్లి బీసీ జనరల్, జగ్గయ్యపల్లి బీసీ మహిళ, అంకుషాపూర్ బీసీ మహిళ, గండ్రపల్లి బీసీ జనరల్, తనుగుల బీసీ జనరల్, బిజిగిరిషరీఫ్ బీసీ మహిళ, శాయంపేట బీసీ జనరల్, వెంకటేశ్వరపల్లి జనరల్, పెద్దంపల్లి జనరల్, సైదాబాద్ జనరల్, విలాసాగర్ జనరల్, పాపక్కపల్లి జనరల్ మహిళ, నగారం జనరల్ మహిళ, వావిలాల జనరల్ స్థానాలకు కేటాయించారు.



హుజూరాబాద్ కోర్టులో బతుకమ్మ వేడుకలో న్యాయవాదులు



మానకొండూర్: ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న వైద్య సిబ్బంది

రామ రామ రామ ఉయ్యాలో..

హుజూరాబాద్: పట్టణంలోని కోర్టు ఆవరణలో శనివారం బతుకమ్మ వేడుకలు జరిగాయి. జడ్జి, మహిళా న్యాయవాదులు, సిబ్బంది బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు. సీనియర్ సివిల్ జడ్జి పి.బి.కిరణ్‌కుమార్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పద్మసాయి, యతిపతి అరుణ్‌కుమార్, రమేశ్ తదితరులున్నారు.

మానకొండూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు, సిబ్బంది బతుకమ్మ ఆడారు.

ఇల్లందకుంట: మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో మహిళలు, యువతులు, చిన్నారులు బతుకమ్మను పేర్చి ఆడారు.

గన్నేరువరం: హన్మజిపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సూపర్‌వైజర్ కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

శంకరపట్నం: కేశవపట్నం పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీసులు బతుకమ్మ ఆడారు. ఎస్సై శేఖర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



గన్నేరువరం: హన్మజిపల్లెలో అంగన్‌వాడీల ఆధ్వర్యంలో..



ఇల్లందకుంట: బతుకమ్మతో మహిళలు



జమ్మికుంట: అమ్మవారి మండపంలో మహిళలు

పాహిమాం.. పరమేశ్వరి

హుజూరాబాద్: 7వ వార్డులోని పాత రిజిస్ట్రేషన్ ఏరియాలో దుర్గాదేవి మండపంలో శనివారం మాజీ కౌన్సిలర్ శ్రీదేవి–కమలాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రామడుగు: గోపాల్‌రావుపేటలోని శ్రీదుర్గామాత మండపం వద్ద శనివారం వారాహి టీం ఆధ్వర్యంలో కుంకుమ పూజ వైభవంగా జరిగింది. మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

జమ్మికుంట: పట్టణంలోని హౌసింగ్‌బోర్డుకాలనీలో ఆరోరోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చారు. అర్చకులు సముద్రాల కిషోరాచార్యులు, హర్షవర్ధనచార్యులు అమ్మవారిని కూరగాయలతో అలంకరించి పూజలు చేశారు.



గోపాల్‌రావుపేటలో కుంకుమ పూజ చేస్తున్న మహిళలు



హుజూరాబాద్: అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ శ్రీదేవి–కమలాకర్ గౌడ్, నాయకులు



హుజూరాబాద్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు




చొప్పదండి: నివాళి అర్పిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి

హుజూరాబాద్: పట్టణంలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి శనివారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు నివాళి అర్పించారు. నాయకులు తూర్పాటి రాజు, గంగిశెట్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి: పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. పురపాలక సంఘంలో కమిషనర్ నాగరాజు బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. దండె రాజయ్య, ఇప్పనపల్లి సాంబయ్య, వల్లాల కృష్ణహరి, ఎలిగేటి తిరుపతి, మహేశుని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎండీ అయాజ్, పద్మశాలీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మేనేజర్ రాజిరెడ్డి, ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేశ్, సదానందం, ఈఈ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న కమిషనర్, అధికారులు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ జీవోపై హర్షం

జమ్మికుంట: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేయడంపై కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలో విలేకర్లతో మాట్లాడారు. నాయకులు పాల్గొన్నారు.

కారు, ద్విచక్ర వాహనం ఢీ.. ఒకరికి గాయాలు



గాయపడ్డ నరేశ్

మానకొండూర్: మండల కేంద్రంలో కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన నరేశ్(30) అనే యువకుడు కరీంనగర్ నుంచి ద్విచక్ర వాహనంపై గట్టుదుద్దెనపల్లి గ్రామానికి వెళ్తుండగా.. మానకొండూర్ పోలీస్ స్టేషన్ సమీపంలో కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. నరేశ్ కాలు, తలకు బలమైన గాయాలయ్యాయి. 108 వాహనంలో కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా:
9951602934, 9951602933, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కరీంనగర్ : శ్రవణ్, ACO - 9948820305
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : మొండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : రాములు - 9160083195
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899